పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదీః 22.07.2014

జెద్దా నుండి హైదరాబాద్‌కు వారానికి రెండు సార్లు విమాన సర్వీసులు నడపాలని సౌది ఆరేబియాకు చెందిన బిజ్ ప్రోస్ సంస్థ నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

ఫ్లయాన్స్ ఇండియా పేరుతో భారత దేశంలో విమాన సర్వీసులను బిజ్ ప్రోస్ సంస్థ జెద్దా నుండి హైదరాబాద్‌కు మొదటి సర్వీసు నడపటం పట్ల సిఎం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఫ్లయాన్స్ ఇండియా లిమిటెడ్ సిఇఒ ఎం.రాజా అజ్మి, ఇతర ప్రతినిధులు సిఎం కేసిఆర్‌ను కలిశారు. సౌది అరేబియా నుండి మొదటి సారిగా భారత దేశానికి విమాన సర్వీసులు నడుపుతున్నామని, హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ విమాన సర్వీసులు వచ్చే నెల 16 నుండి ప్రారంభం అవుతాయి. మొదటి విమాన సర్వీసును ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభిస్తారు. ప్రతి శని, బుధ వారాలల్లో జెద్దా నుండి హైదరాబాద్‌కు విమాన సర్వీసులు నడస్తాయి. హజ్ యాత్ర సందర్భంగా విమాన సర్వీసుల సంఖ్య మరింత పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. సౌది అరేబియాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన చాలా మంది పనులు చేసుకుంటున్నారని, వారు వచ్చి వెళ్లడానికి ఈ విమాన సర్వీసులు ఉపయోగపడతాయని కేసిఆర్ అన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.